# తెలుగు లోగిళ్లు సంతోషాల రంగవల్లులు

### కద్దాలలో అట్టహాసంగా ఉప్పల వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు

### ముగ్గుల పోటీలతో ఆత్మీయత పెంపొందేలా.. సంప్రదాయం ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు

### రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సంక్రాంతి పండుగ సాంస్కృతి సాంప్రదాయ ఒరవడిని చాటి చెబుతుందని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. బుధవారం ఉప్పల వెంకటేష్ గుప్తా పుట్టినరోజు వేడుకల సందర్భంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కద్దాల్ మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి బి మహాలక్ష్మి, జయమ్మ లకు చెరో రూ. 5.000/- వేల నగదు. పట్టు చీరలు, రెండవ బహుమతి అమృతం సరస్వతి, వరికుప్పల మౌనిక, చెరో 3.000, వేల నగదు పట్టుచీర, మూడవ బహుమతి తుప్పరి దివ్య కు అందజేశారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను ఉప్పల వెంకటేష్ గుప్తా గంప వెంకటేష్ గుప్తాల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల వెంకటేష్ గుప్త హాజరై మూడు వందల మహిళా తల్లుల ముంగిట తన పుట్టినరోజు కేక్ కట్ చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అభిమాను లు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆత్మీయత పెంపొందేలా సాంప్రదాయం ప్రతిబింబించేలా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరారు. తెలుగు ప్రజల పండుగల్లో సంక్రాంతి పెద్ద పండుగని గుర్తు చేశారు. పండుగ శోభ ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు చేసుకో వాలన్నారు.సంక్రాంతి పండుగ సాంస్కృతి సాంప్రదాయ ఒరవడిని చాటి చెబుతుందన్నారు. రంగవల్లుల కార్యక్రమం ద్వారా తెలుగు ప్రజల లోగిళ్లు సంతోషాల హరివిల్లు ఉట్టిప డుతుందని గుర్తు చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయ తీలలో ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా ముగ్గుల పోటీలు అట్టహాసంగా సాంప్రదాయ బద్ధంగా సందడిగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసిం హారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, వార్డు సభ్యులు మంగి మహేష్, గణేష్, రవి, మాజీ కోఆప్షన్ నెంబర్ జహంగీర్ బాబా, రాఘవేందర్, మహేష్, సిహెచ్ భాను, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, వెంకటయ్య, మాదారం గణేష్, జి వి జి టీం సభ్యులు ప్రశాంత్, సురేష్, దాసు, బొగ్గు మహేష్, పోతుగళ్ల సాయి, మనీ, నాని, అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్య క్షులు రామకృష్ణ గుప్తా, ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షుడు బి రామకృష్ణ, సంద కిరణ్, పసుపుల వీరేష్, జూలూరి భరత్, రవి గంప ప్రవీణ్,అమృతం పాండు ,గుద్దేటి వంశీ, సాయి, రఘు ఉపేందర్ రాఖి హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మహేష్, మల్లేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






## పైప్ లైన్ పనులు పరిశీలించిన సర్పంచ్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మూడవరోజు కార్యక్రమంలో భాగంగా పైప్ లైన్ లీకేజీ పనులు డ్రైనేజ్ షీల్డ్ పనులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, పంచాయతి కార్యదర్శి అంబటి శంకర్ వార్డు సభ్యులు చొప్పరి లక్ష్మి ,వేముల సత్యనారాయణ, ఇరుగురాల రమేష్, ఇరుగురాల రాజు బొల్లంపల్లి సంతోష్ కుమార్, సొప్పరి సంతోష్ కుమార్ వివోఏలు అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు గ్రామస్థాయి సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య పాల్గొనడం జరిగింది

## రోడ్డు ప్రమాదాల నివారణకే తనిఖీలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రోడ్డు ప్రమాదాల నివారణకే వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. 2026 రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లిమంథని ప్రధాన రహదారి పై కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రత కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. వాహనదారులు తప్పకుండా తమ వాహనాల యొక్క రుజువు కాగితాలతో పాటు ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు సురక్షితంగా వాహనాలు నేర్పడం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చుని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ వాహనాల తనిఖీలు హెడ్ కానిస్టేబుల్ బాబు సిబ్బంది మల్లయ్య, రమీజ్ తదితరులు ఉన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదినశీ మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది . ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి మొదటి బహుమతి అందుకున్న తలకొండపల్లి గన్స్ టైమ్ కి 50000 రూపాయలు అందజేసిన మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్,రెండవ బహుమతి కల్వకుర్తి బుల్లెట్ టైమ్ 30000 రూపాయలు అందజేయడం జరిగింది . మూడవ బహుమతి ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన ఈగల్ టైమ్ 20000 రూపాయలుపుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బహుమతులను అందజేశారు.వారితో పాటు మాజీ ఎంపీపీ లు మాజీ జడ్పీటీసీలు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అనేక గ్రామాల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు నాయకులు యువకులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ మోసాలకు విసిగి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**జైనూర్ :** అధికారంలోకి రాకముందు ఒకమాట, వచ్చిన తరువాత మరోమాటతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై విసిగి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కాలేజీగూడాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఉపసర్పం చులతో పాటు మరో 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రావుజీగూడ ఉప సర్పంచ్ పెందూర్ గంగామణి, పవర్ గూడా ఉపసర్పంచ్ కరాడ్ లక్షింభాయి, వార్డు మెంబర్లు, నసు, ఇసాక్, జమీర్, దినేష్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మరుస్కోల సరస్వతి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, మాజీ సహకార సంఘం చైర్మన్ హన్ను పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల, సర్పంచులు కొడప ప్రకాష్, మాడవి కౌసల్య, మాజీ సర్పంచ్ మాడవి, మాజీ ఎంపీటీసీ కుమ్ర భగవంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

